


### జగన్ అమ్మాలనుకున్నాడు.. సీఎం చంద్రబాబు

# నిలబెట్టారు


- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు చంద్రబాబు బ్రేక్ వేశారు
- తన కేసుల కోసం... స్టీల్ ప్లాంట్ అమ్మాలని చూశాడు
- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం
- సీఎం దావోస్ పర్యటన హార్టికల్ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొస్తుంది




**అనంతపురం జనవరి 21 నవభూమి** గత ఐదేళ్లలో తన కేసులు కొట్టివేయించుకునేందుకు జగన్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే బండారు శ్రావణి ఇతర పార్టీ నాయకులకుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నంని రాజధాని చేస్తానంటూ జగన్ ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేశాడన్నారు. తన విలాసాల కోసం ప్రజల డబ్బుతో ఒక భారీ భవనాన్ని నిర్మించుకున్నాడని విమర్శలు చేశారు. తన కేసులను మాఫీ చేయించుకునేందుకు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం చేసేందుకు జగన్ సిద్ధం అయ్యాడన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల లోపే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు బ్రేక్ వేశారన్నారు. ప్రధాని మోడీ హెూం మంత్రి అమిత్ షా తో మాట్లాడి ప్రైవేటీకరణ ఆపడమే కాకుండా 11,440 కోట్ల ప్యాకేజీని కూడా తీసుకొచ్చారని దగ్గుపాటి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని ఇప్పటికే ఐటీ ఫార్మా కంపెనీలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చాయన్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ ఇస్తున్న ప్రజెంటేషన్ తో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదర్ చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదేన్న, పార్లమెంటు మీడియా కో ఆర్డినేటర్ కూచి హరి తదితరులు పాల్గొన్నారు.

### శీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

# ఉత్సవాలు ప్రారంభం





### అప్పుడు నష్టాల్లో.. ఇప్పుడు

# సంక్షోభంలో నుంచి గట్టెక్కించారు

- విశాఖ ఉక్కు పరిశ్రమ..ఆంధ్రుల హక్కు అన్నది చంద్రబాబు నిరూపించారు
- ప్రైవేటీకరణ ఆపడమే కాకుండా రూ.11,440 కోట్లు తీసుకొచ్చారు
- రాప్తాడుఎమ్మెల్యే పరిటాలసునీత,ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ హర్షం
- జగన్‌ది స్వార్థం..చంద్రబాబుది ప్రజల కోసం తాపత్రయం:సునీత, శ్రీరామ్

**అనంతపురం జనవరి 21 నవభూమి** విశాఖ ఉక్కు పరిశ్రమను 2002లో ఆర్థిక నష్టాల్లో నుంచి కాపాడింది... నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తమ క్యాంపు కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ... విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయకుండా ఆపడంపై హర్షం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంటే అది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని ఆంధ్రుల సెంటిమెంట్ అని అన్నారు. ఎన్నో పోరాటాలు ఉద్యమాలతో సాధించుకున్న ఈ పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తుంటే గత ప్రభుత్వంలో జగన్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారన్నారు. పైగా తన కేసుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు కూడా జగన్ వెనుకాడలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అప్పట్లో అన్ని విధాలుగా సహకరించేందుకు జగన్ సిద్ధమయ్యారన్నారు.. అయితే ఈలోగా ఎన్నికల రావడం.. ఆయనకు ప్రజలు బలంగా బుద్ధి చెప్పడంతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చారన్నారు. ఆయన అధికారంలోకి వచ్చిన రోజు నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని సునీత, శ్రీరామ్ వెల్లడించారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ముఖ్యమంత్రి చంద్రబాబు సాధించారన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలన్న దానిపై చంద్రబాబు ఆహర్నిశలు శ్రమించారన్నారు. దాని ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్యాకేజీ ఇచ్చిందన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని.. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైనా అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు . నేడు స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు గారి కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం హర్షనీయమన్నారు. నిన్నటి వరకు దుష్ప్రచారం చేసిన వైసీపీ నాయకులు దీనికి ఏం సమాధానం చెప్తారని వారు నిలదీశారు. కేవలం విశాఖ ఉక్కు పరిరక్షణే కాదు... రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వలననే సాధ్యమవుతోందని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు.



## ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షునిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎంపికైన సిహెచ్ విక్రమ్ కిషోర్







**దెందులూరు జనవరి 21 నవభూమి** భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులుగా రెండోసారి చౌటుపల్లి విక్రమ్ కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన ప్రస్తుతం ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తూ నిబద్ధత .క్రమశిక్షణ పార్టీ బలోపేతానికి విశేషమైన కృషి చేస్తూనే కూటమి బలోపేతానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా దెందులూరు నియోజకవర్గానికి చెందిన చౌటుపల్లి విక్రమ్ కిషోర్ ను భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తపన స్వచ్ఛంద సంస్థల చైర్మన్ .భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ. భారతీయ జనతా పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు మండూరి బుజ్జి గోపాల్ తో పాటు పలువురు విక్రమ్ కిషోర్ ను అభినందించారు

## భాజపా మండల అధ్యక్షురాలుగా చీకటి లక్ష్మీ ప్రసన్న ఏకగ్రీవ ఎన్నిక


**దెందులూరు జనవరి 21 నవభూమి** దెందులూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలుగా చల్ల చింతలపూడి గ్రామపంచాయతీ శివారు కొత్త కమ్మవారిగూడెం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు చీకటి ప్రభువు చౌదరి సతీమణి చీకటి లక్ష్మీ ప్రసన్నను దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ తో పాటు పలువురు నూతన భారతీయ జనతా పార్టీ దెందులూరు మండల అధ్యక్షురాలుగా ఎంపికైన లక్ష్మీప్రసన్న ను అభినందించారు.



### 4వ తేదీ నుండి గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

# ఉత్సవాలు ప్రారంభం

◆ వాల్ పోస్టర్లను ప్రారంభించిన తపన సంస్థల చైర్మన్ తపన చౌదరి



**దెందులూరు జనవరి 21 నవభూమి** జిల్లాలోనే కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ఫిబ్రవరి 4వ తేదీ నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి నాలుగో తేదీన ఉత్సవాల సందర్భంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని మంగళవారం నాలుగో తేదీ పసుపుతో అలంకరణ చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తపన స్వచ్ఛంద సంస్థల చైర్మన్ మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గారపాటి సీతారామ ఆంజనేయ చౌదరి చేతులు మీదగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ వాల్పోస్టర్లను ఆలయ మరియు ఉత్సవ కమిటీ సభ్యుల చేతుల మీదగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదో తేదీ బుధవారం నిమ్మకాయ కుంకుమలతో అర్చన అలంకరణ. గురువారం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని విశేష అలంకరణ చేయడం జరుగుతుందని శుక్రవారం గాజులతో అలంకరణ శనివారం గంధంతో అలంకరణ. ఆదివారం నెమలి పెంఛన్లతో అలంకరణ సోమవారం రకరకాల పూలతో ప్రత్యేక అలంకరణ మంగళవారం గాలాయగూడెం గ్రామ దేవత గ్రామ పుట్టింటి చీరతో అలంకరణ. 12వ తేదీ ఆఖరి రోజు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి రకరకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణతో జరుగుతుందని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్. భాజపా నాయకులు తోట ఆంజనేయులు. గుజ్జుల బాబురావు. తదితర నాయకులు ఉన్నారు

### వేగవరంలోని శ్రీ హేలాపురి ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీలో

# అభయపై అవగాహన కార్యక్రమం







**దెందులూరు జనవరి 21 నవభూమి** ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ బాలికలు లేదా మహిళలు ర్యాగింగ్ బారిన పడకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అభయ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీలోని వేగవరం శ్రీ హేలాపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ లావణ్య అన్నారు. మంగళవారం వేగవరం ఇంజనీరింగ్ కాలేజీలో ఏలూరు అభయ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు అభయ పోలీసులు యొక్క విధులు తదితర వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయ పోలీసులు మాట్లాడుతూ ఎవరో కూడా అపరిచిత లింకులను ఓపెన్ చేసి వారి యొక్క ఫోన్ల ద్వారా నగదును పోగొట్టుకోకూడదని దీంతోపాటు నగదు కట్ అయితే వెంటనే 19 30 నెంబర్ కు ఫోన్ చేయాలని అన్నారు. దీంతోపాటు బాలికలు 112 తో పాటు 950351100 కు బాలికలు అత్యవసర పరిస్థితుల్లో ఈ నెంబర్ను ఉపయోగించుకోవాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సీనియర్ జూనియర్ అని తేడా లేకుండాపోయింది స్నేహపూర్వకంగా మెలగాలని ర్యాగింగ్ జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ లావణ్య. ఏవో కరుణానిధి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోలీసులు అందిస్తున్న సేవలు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం అభయ అందిస్తున్న సేవలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు



## గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి వాల్పోస్టర్ల విడుదల చేసిన ఏలూరు మేయర్ దంపతులు

### వాల్ పోస్టర్లను ప్రారంభించిన మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు



**దెందులూరు జనవరి 21 నవభూమి** చల్లగా చూసే తల్లిగా కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ఫిబ్రవరి 4వ తేదీ నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి వాల్పోస్టర్లను విడుదల చేశారు. సందర్భంగా గాలయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయంలో స్టేజి నిర్మాణ నిమిత్తం రూ 5 లక్షల రూపాయలు అందించిన ఎస్ఎన్ఆర పెదబాబు నూర్జహాన్ దంపతులకు గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

## రాష్ట్ర డీఐజీ ద్వారక తిరుమలరావుకు ఘనస్వాగతం

### పలికిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె

**అనంతపురం జనవరి 21 నవభూమి** శ్రీ సత్యసాయిజిల్లా పర్యటనలో భాగంగా పుట్టపర్తికి చేరుకున్న ఏపీ డిజిపి ద్వారకా తిరుమలరావు కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి రాష్ట్ర డీఐజీకి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే అనంతపురం రేంజ్ డిఐజి షిమోషి ఎస్పీ వి రత్న రాష్ట్ర డిఐజికి ద్వారక తిరుమల రావుకు బొకేటను అందించి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్యసాయి బాబా సమాధిని డీజీపీ ద్వారకా తిరుమలరావు, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు రాష్ట్ర డిఐజి ద్వారక తిరుమలరావుకు బొకెను అందించడంతోపాటు జ్ఞాపిక ను అందజేశారు.





## నెల్లూరు జిల్లాలో బీజేపీని మరింత

# బలోపేతం చేయడానికి కృషి చేస్తా

- ◆ బిజెపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి
- ◆ 2వ సారీ నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా వంశీధర్ రెడ్డి
- ◆ వంశీధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**నెల్లూరు,జనవరి 21,నవభూమి::** నెల్లూరు జిల్లాలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వంశిధర్ రెడ్డి పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన బీజేపీ జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో వంశీధర్ రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.రెండవసారి భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వంశిధర్ రెడ్డి కు పూల మాలలు,శాలలతో సత్కరించి.. భారతీయ జనతా పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవికి రెండోసారి మద్దతు తెలిపిన రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా నాయకులకు,కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయడం తన ప్రధాన లక్ష్యం అని,మోదీ నాయకత్వంలో పార్టీని మరింత బలపర్చడానికి తన శక్తిమేరకు కృషి చేస్తానన్నారు. ప్రజాసేవకు ఇది తన రెండో ఇన్నింగ్స్ అని,ప్రతి కార్యకర్త, నాయకులతో కలిసి పార్టీ శ్రేయస్సు కోసం సమష్టిగా పని చేస్తానని చెప్పారు.అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం నుండి వి.ఆర్.సి. సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.విఆర్సి సెంటర్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వంశీధర్ రెడ్డి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్థగత ఎన్నికల అధికారి వల్లూరు జయప్రకాష్, డిఆర్ఓ రొంగల గోపి శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకటి నారాయణరెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్,కమల,రఘునాథరాజు, ఆంజనేయ రెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాసులు,జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంతి రెడ్డి, పెంచలయ్య,నారాయణరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్,గడ్డం విజయకుమార్,యశ్వంత్ సింగ్,జిల్లా కార్యదర్శులు దాసరి ప్రసాద్,పరశురాం,చిలకా ప్రవీణ్ కుమార్,విజయలక్ష్మి,మీడియా ప్యానలిస్ట్ భాస్కర్ గౌడ్,నెల్లూరు రూరల్ కన్వీనర్ మ%శీ%డ్ల ఈశ్వరయ్య,కోవూరు నియోజకవర్గం కన్వీనర్ ఇండ్ల రాఘవేంద్ర,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని,ప్రవీణ రెడ్డి, గంటా విజయ్ శ్రీ,మూలాపేట మండల అధ్యక్షురాలు చిత్తాతూరు పద్మావతి,మల్లీ రవి,గుంజి శ్రీనివాసులు,సుధీర్, నాగలక్ష్మి,పైడిమాని,సృజన , హర్ష,మారం విజయలక్ష్మి,సోషల్ మీడియా కన్వీనర్ ముని,సురేష్,పిడుగు లోకేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఎక్స్ ప్రెస్ రైళ్లను పట్టణ ,నగర ప్రాంతాల్లో నిలపాలి

- ◆ రైల్వే స్టేషన్లలో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి
- ◆ సౌత్ వెస్టన్ రైల్వే జనరల్ మేనేజర్ అరవింద
- ◆ శ్రీ వాత్సవను కోరిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం బ్యూరో జనవరి 21 నవభూమి** బెంగళూరు సౌత్ వెస్టన్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరవింద శ్రీ వాత్సవ నుఅనంతపురంపార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం బెంగళూరులోనే సౌత్ వెస్టన్ రైల్వేకార్యాలయంలో జనరల్ మేనేజర్ సౌత్ వెస్టన్ రైల్వే కి సంబంధించిన అనేక సమస్యలను జనరల్ మేనేజర్ తో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం, అనంతపురం నగరం హిందూపురం పట్టణానికి సంబంధించినటువంటి అనేక రైల్వే సమస్యలను చర్చించి త్వరగా పరిష్కరించాలని జనరల్ మేనేజర్ ను ఎం పీ అంబికా కోరారు.రాయదుర్గం కి సంబంధించి రిక్వెస్ట్ స్టాపింగ్స్ : టాటా నగర్ టు యశ్వంతపూర్ ఎక్స్ప్రెస్ మైసూర్ టు వారణాసి ఎక్స్ప్రెస్, యశ్వంతపూర్ టు జైపూర్ ఎక్స్ప్రెస్, తిరుపతి టు దొడ్డనహల్లి రైలును రాయదుర్గంలో నిలుపాలని ఎంపీ అంబికా కోరారు. అనంతపురం– హిందూపూర్ సంబంధించినటువంటి రైల్వే స్టాప్స్ :ధర్మవరం టు మచిలీపట్నం ఎక్స్ప్రెస్ ను రాయల్ చెరువు నందు నిలపాలని, వందే భారత్ ఎక్స్ప్రెస్ ను హిందూపురం నందు నిలపాలని, రాజధాని ఎక్స్ప్రెస్ ను హిందూపురం అనంతపురం, పెనుకొండ నందు నిలుపాలని , ధర్మవరం మచిలీపట్నం ఎక్స్ప్రెస్ హిందూపురం వరకు కొనసాగించాలని ఎంపీ తెలియజేశారు.రైల్వే వసతులు...కోచ్ నంబర్లు డిస్ప్లే బోర్డులను ప్రదర్శించాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, టాయిలెట్లను అందుబాటులో ఉంచాలని, క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట లైటింగ్, ప్లాట్ఫారం నిర్మించాలని, ప్రయాణికులకు ఫస్ట్ ఎయిడ్ అందుబాటులో ఉంచాలని, ఏ రైల్వేస్టేషన్లో అయినా పై వసతులను అవసరమైన చోట్ల రైల్వే శాఖ సరైన సమయంలో పూర్తి చేసి ప్రయాణికులకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా తమ గమ్యస్థానం చేరవే యడానికి రైల్వే శాఖ తప్పకుండా కృషి చేయాలని, ప్రయాణికుల భద్రతకు సంబంధించి నటువంటి అన్ని అంశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కి వినత పత్రాన్ని సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు.



# హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపండి

## ప్రాణాలను కాపాడుకోండి

## రోడ్డు భద్రతా చర్యలు పాటించండి

## ఘనంగా 59వ రోడ్డు భద్రత వారోత్సవాలు



**జనవరి21 ఆత్మకూర్ నవభూమి:**వాహనదారులు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలని ప్రమాదాల నుంచి రక్షణ పొందాలని ఏ ఎస్ పేట ఎస్ఐ సైదులు తెలిపారు. 59వ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని ఏఎస్పేట మండల కేంద్రంలో ఎస్సై సైదులు , ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఠాగూర్ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి హెచ్ఎం దొరస్వామి రెడ్డి ఆధ్వర్యంలో ఆ పాఠశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఠాగూర్ పాఠశాల నుంచి ఆర్ అండ్ బి రోడ్డు మీదుగా స్థానిక బస్టాండ్ సెంటర్ నగరాఖానా సెంటర్ దర్గా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్డు భద్రత నిబంధనలు తెలుసుకొని వాహనాలు నడపాలని అతివేగంగా వాహనాలు నడపరాదని క్రాస్ రోడ్లు సిగ్నల్స్ గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. అతివేగం వద్దు ప్రాణాలు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏ ఎస్ ఐ తో పాటు పోలీస్ సిబ్బంది, ఠాగూర్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరూరు ఊరిదేవరలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

## భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

## గ్రామంలో సందడి వాతావరణం

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం జనవరి 21 నవభూమి** రాప్తాడు మండలం మరూరు గ్రామంలో ఊరిదేవర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే పరిటాల సునీతకు, శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని దేవతల ఆశీస్సులతో గ్రామస్తులంతా ఐక్యంగా సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం గ్రామస్తులు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆ తర్వాత గ్రామస్తులతో కలిసి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరించారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ రాకతో గ్రామంలో సందడి వాతావరణం కనిపించింది.





## రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజలను

# కాపాడడమే ప్రధాన లక్ష్యం

- రోడ్డు భద్రత కమిటీ సమావేశంలోని నిర్ణయాలను తప్పకుండా అమలు చేయాలి
- ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జిల్లావ్యాప్తంగా జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు
- పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలు
- నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్




**నెల్లూరు,జనవరి 21,(నవభూమి)::**రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు భద్రత కమిటీలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులకు సూచించారు.మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.తొలుత జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ నినాదాలతో ఏర్పాటు చేసిన మెగా ఫ్లెక్సీని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ ఆవిష్కరించారు.అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డిటిసి చందర్ వివరించారు.రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలను అన్ని కళాశాలలు, హైస్కూల్‌లలో చేపడుతున్నట్లు చందర్ చెప్పారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీసుకున్న పలు నిర్ణయాలను అమలు చేయగా, మరికొన్ని పెండిరగ్‌లో వున్నట్లు డిటిసి తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లావ్యాప్తంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించడమే ఈ మాసోత్సవాల ప్రధాన లక్ష్యంగా చెప్పారు.ట్రాన్స్‌పోర్టు,పోలీసు,పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ఎంపిక చేసిన సుమారు 50ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు నివారణ చర్యలు చేపట్టారని తెలియజేశారు. ఆర్‌అండ్‌బి రహదారులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు.పంచాయతీరాజ్‌కు సంబంధించి ఉపాధిహామీ ద్వారా రహదారుల నిర్మాణానికి ఆదేశాలిచ్చారు.ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు,రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. మరో మూడునెలల్లోగా ఈ ప్రమాదభరిత ప్రాంతాల్లో అన్ని నివారణ చర్యలు పూర్తిచేస్తామన్నారు.రెండు జాతీయ రహదారుల పనులు కూడా త్వరలో పూర్తి కానున్నట్లు చెప్పారు.రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేసిన తరువాత యాక్షన్ టెకన్ రిపోర్టుతో మీటింగ్‌కు హాజరుకావాలని సంబంధిత అధికారులకు సూచించారు. హిట్ అండ్ రన్ కేసుల విషయంలో బాధితులకు ఇన్సూరెన్స్ నష్టపరిహారం అందించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని, ఈ విషయమై పోలీసువారు బాధితులకు అవగాహన కల్పించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.సిగ్నల్స్ పాయింట్లు వద్ద సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు.వాహనదారులు విశ్రాంతి తీసుకునేలా హైవేపై ఎంపిక చేసిన ప్రదేశాల్లో పెట్రోలు బంకు,డ్రైవర్ల విశ్రాంతి గదులు,హొటళ్లు, పార్కింగ్ (వే సైడ్ అమినిటీస్) మొదలైన సౌకర్యాలు అన్ని ఒకేచోట కల్పించేందుకు వెంటనే సుమారు 5 ఎకరాల స్థలం ఎంపిక చేయాలని సర్వేరికార్డుల విభాగం అధికారికి సూచించారు. గత సమావేశంలో ఎంపిక చేసిన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను త్వరగా ఏర్పాటుచేసి పోలీసు, మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ%-%డార్ ఆన్‌లైన్ సిస్టంలో అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా డేటా ఎంట్రీ పూర్తిచేయాలని, అన్ని హాస్పిటల్స్‌లో ఇందులో నమోదయ్యేలా చూడాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. ఈ డేటా ఆధారంగా ఏ ప్రదేశంలో ఎక్కడా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో తెలుసుకుని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ప్రైవేటు వాహనాలు నిలుపుదల చేసేందుకు హైవే సమీపంలోని శ్రీవేణుగోపాలస్వామి కాలేజీని ఎంపిక చేసినట్లు చెప్పారు.నెల్లూరు నగర పరిధిలోని విఆర్‌సి, మద్రాసు బస్టాండు, ఆర్టీసీ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్‌పేట ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డు మార్జిన్ ఆక్రమణలు లేకుండా ట్రాఫిక్ నివారణ చర్యలకు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు.నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ జాతీయరహదారిపై వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్టు తప్పనిసరిగా ధరించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.నెల్లూరు నగరంలో సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తికావచ్చిందని, పోలీసు కంట్రోలు రూంతో వీటిని అనుసంధానిస్తామన్నారు. కోవూరు నుంచి బుజబుజనెల్లూరు వరకు హైవే వరకు కూడళ్ల వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తూ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రముఖ కూడళ్ల వద్ద సిగ్నల్స్ ఏర్పాటు కూడా పూర్తి కావచ్చిందన్నారు.ఈ సమావేశంలో ఎఎస్పీ సౌజన్య,డిటిసి చందర్,ఆర్‌టివోలు శ్రీచందన, సుధాకర్‌రెడ్డి,ఎన్‌హెచ్‌ఎ పిడి చౌదరి,అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌వో ఖాదర్‌వలి,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్,మున్సిపల్ ఎస్‌ఈలు గంగాధర్, అశోక్‌కుమార్,రామ్మోహన్,మార్కెటింగ్‌శాఖ ఎడి అనిత,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.



# అశ్వినీపురంలో ఉచిత పశు వైద్య శిబిరం

### పశువులకు పరీక్షలు నిర్వహించిన పశు వైద్యులు



**జనవరి 21 ఆత్మకూరు నవభూమి** ఆత్మకూర్ మండల పరిధిలోని అశ్వినీపురంలో పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా పశు వైద్యాధికారుల ఆదేశాలతో ఆత్మకూరు మండలం అశ్వినిపురం గ్రామంలో మెగా పశు వైద్య శిబిరాన్ని అధికారులు నిర్వహించి వివిధ పరీక్షలు నిర్వహించారు..పశు వైద్య శాఖ నెల్లూరు జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు నట్టల నివారణ, గర్భస్థ సమస్యలు మొదలైన వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వాటికి చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మరూరు గ్రామంలో ముత్యాలమ్మ దేవత ఊరిదేవర

### కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం జనవరి 21 నవభూమి** రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలం మరూరు గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ దేవత ఊరి దేవర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ దేవత ఆశీస్సులను మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తీసుకున్నారు. గ్రామంలోని దేవతల ఆశీస్సులతో గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వైసిపి నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి లు ఆకాంక్షించారు. మరూరు గ్రామంలోని ప్రజలను వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. అలాగే అనంతపురం ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన ప్రజలను పలకరించారు. మరూరు గ్రామంలోకి వైసిపి నేత ప్రకాష్ రెడ్డి అడుగు పెట్టగానే గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలతో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన విందులో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### బిజెపి జిల్లా నూతన అధ్యక్షులుగా

# కొనకండ్ల రాజేష్ నియామకం

- ◆ సామాన్య నాయకుడిని గుర్తించిన బిజెపి అధిష్టానం
- ◆ కొత్తవారికి జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన బిజెపి





**అనంతపురం జనవరి 21 నవభూమి** నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అనంతపురం బిజెపి జిల్లా నూతన అధ్యక్షులుగా కొనకొండ్ల రాజేష్ ను బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు నియమించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రజక కార్పొరేషన్ చైర్మన్ అనంతరం జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ సావిత్రి,పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్యే మిట్ట పార్థసారథి మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాస్ పాల్గొని ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులుగా కొనకొండ్ల రాజేష్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతోందని అందులో భాగంగా అనంతపురం జిల్లాఉరవకొండ ప్రాంతానికి చెందిన కొనకొండ్ల రాజేష్ గత ఐదు సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ లో క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. బిజెపి పార్టీ బలోపేతానికి అనంతపూర్ జిల్లాలో పలు నియోజవర్గాల్లో పర్యటిస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కొనకొండ్ల రాజేష్ పనిచేస్తున్నారని అందువల్ల ఆయనకు బిజెపి పార్టీ పెద్దపీట వేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ నేను గత ఐదు సంవత్సరాలు పైగా భారతీయ జనతా పార్టీలో పని చేయడం జరిగింది. దేశం కోసం నరేంద్ర మోడీ నిరంతరం శ్రమిస్తూ మా లాంటి ఎంతోమంది కొత్తవారికి ప్రోత్సహిస్తూ దేశం పట్ల అంకితభావంతో పనిచేస్తున్నటువంటి ఒక బిసి వర్గానికి చెందిన అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల ముందుగా రాష్ట్ర పార్టీకి అలాగే బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డీ శ్రీనివాసులు కి, మాజీ ఎమ్మెల్యే మిట్ట పార్థసారథి కి జిల్లాలో ఉన్నటువంటి బిజెపి నాయకులు అందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు అని పార్టీ బలోపేతానికి తప్పకుండా 24/7 పనిచేస్తానని బిజెపి కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉంటూ అలాగే ప్రజా సమస్యల పైన నిరంతరం శ్రమిస్తూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని,ప్రజలకు సేవ చేయాలనుకునే వారికి భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తుందని బిజెపి అధ్యక్షులు రాజేష్ పేర్కొన్నారు. టిడిపి వైసిపి పార్టీలు కుటుంబ పార్టీలని అయితే బిజెపి పార్టీ అలాంటి కుటుంబ నేపథ్యం, వంశపారంపరంగా ఉన్న రాజకీయ నేతలకు అవకాశం ఇవ్వదని, రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు సామాన్యుడు వెళ్లాలంటే ఒక బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. బిజెపి పార్టీలో ఒక సామాన్యుడు కూడా ఉన్నత పదవులకు వెళ్లవచ్చు అన్నారు. తనను అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమించడమే ఇందుకు నిదర్శనం అన్నారు.బిజెపి కేంద్ర అధిష్టానానికి, రాష్ట్ర బిజెపి అధిష్టానానికి, జిల్లా బిజెపి నేతలకు బిజెపి నూతన అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్ర్యమంలో బిజెపి సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్యా, ప్రతాప్ రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి,లలిత్ కుమార్, దేవిరెడ్డి లక్ష్మీదేవి, కిరణ్ గౌడ్, సీనియర్ నాయకులు ఆదిలక్ష్మి, జగన్మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక్ రెడ్డి, విశ్వనాధ్, ఆదినారాయణ, జిల్లా నుంచి నూతన మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కొబ్బరికి కేంద్రం ప్రకటించిన మద్దతుధర రైతుకు ఏమాత్రం సరిపోదు

- ◆ కొబ్బరి క్వింటాల్ కు రూ.15వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలి
- ◆ ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ డిమాండ్

**దెందులూరు జనవరి 21 నవభూమి** కేంద్ర ప్రభుత్వం కొబ్బరికి ప్రకటించిన కనీస మద్దతు ధర కొబ్బరి రైతుకు ఏమాత్రం సరిపోదని, క్వింటాల్ కొబ్బరికి రూ. 15వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మంగళవారం ఏలూరు అన్నే భవనంలో సంక్షోభంలో కొబ్బరి సాగు – కొబ్బరి రైతుకు కనీస మద్దతు ధర అంశంపై నిర్వహించిన కొబ్బరి రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024లో మిల్లింగ్ కొబ్బరికి క్వింటాల్ కు కనీస మద్దతు ధర రూ. 11,160 ఉండగా 2025 కు రూ.422లు పెంచి రూ.11,582 గాను, 2024లో బంతి కొబ్బరి క్వింటాల్ కు రూ. 12 వేలు ఉంటే 2025కు రూ.100 లు పెంచి రూ.12,100 గా కేంద్ర ప్రభుత్వం కొబ్బరి కనీస మద్దతు ధరలు ప్రకటించిందని చెప్పారు. కొబ్బరి సాగుకు పెరిగిన ఖర్చుల రీత్యా, తెగుళ్లు ఇతర కారణాల వలన తగ్గిన దిగుబడి రీత్యా ఈ మద్దతు ధర రైతుకు ఏమాత్రం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో కొబ్బరి దిగుబడులు తగ్గిపోవడంతో ప్రస్తుతం ప్రైవేటు మార్కెట్ లో ఒక్కో కొబ్బరికాయకు రూ.13 నుండి రూ.16 లు ధర వస్తున్నా ఈ ధర నిలకడ కాదని చెప్పారు. ఇప్పటికే కొబ్బరికాయలకు కనీస ధరలు రాక కొబ్బరి రైతులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా కొబ్బరికి కనీసం మాత్రం ధర పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు లేకపోవడంతో కొబ్బరి ధర ప్రైవేటు వ్యాపారుల ఇష్టారాజ్యంగా మారిపోయిందని విమర్శించారు. నాఫెడ్, ఆయిల్ ఫెడ్ కొనుగోలు సంస్థలు సక్రమంగా పనిచేయడం లేదని, కొబ్బరి ధర పడిపోయిన సందర్భాలలో రైతుల నుండి కొబ్బరిను సేకరించే చర్యలు చేపట్టడం లేదన్నారు. అంతర పంటలు కారణంగానే కొబ్బరి తోటలు ఉన్నాయని చెప్పారు. అంతర పంటలు సాగు లేకపోతే కొబ్బరి తోటలు తొలగించడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొబ్బరి ని ా గ ్ ం న ం ప్రో త్స వి ా ం చా ల్సి న అవసరం ఉందని చెప్పారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా కొబ్బరి రైతులకు ప్రోత్సాహాలు అందించాలని, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.కొబ్బరికి బీమా పథకం అమలు చేస్తున్నామని చెబుతున్నా రైతులకు ఏమాత్రం భీమా లేదని చెప్పారు. రైతులు ప్రీమియం కట్టలేని పరిస్థితి ఉందన్నారు. ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వలన, తెగులు వలన రైతుల నష్టపోయిన సందర్భంలో నష్టపరిహారం అందించిన దాఖలాలు లేవని చెప్పారు. రైతులను ఆదుకునే విధంగా బీమా పథకం అమలు చేయాలని కోరారు. కొబ్బరికి కనీస మద్దతు ధర పెంచాలని, కొబ్బరి రైతుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు రామకృష్ణ, గుదిబండి రమేష్ రెడ్డి పలువురు కొబ్బరి రైతులు పాల్గొన్నారు.



## రాజగోపుర నిర్మాణానికి విరాళం అందజేత



**కౌతాళం, జనవరి21 నవభూమి:** ప్రసిద్ధి చెందిన మండలంలోని ఉరుకుంద గ్రామంలో కొలువై ఉన్న శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కోసం గుంతకల్ ( అనంతపురం జిల్లా) వాస్తవ్యులైన జే.రంగారావు వారి కుటుంబ సభ్యులు రూ.60 వేలు విరాళంగా అందించారు. అధికారులు దాతలకు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విజయ్ కుమార్, దేవస్థాన ముఖ్య అర్చకులు రమేష్ స్వామి, అర్చకులు శివపుత్ర స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటం అందజేత



**కౌతాళం, జనవరి21 నవభూమి :**కౌతాళంలోని తహసిల్దార్ కార్యాలయానికి జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని తహసిల్దార్ రజినీకాంత్ రెడ్డికి జనసేన మండల నాయకుడు రామాంజనేయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అబ్దుల్ ఖాదర్, రామ్ ప్రసాద్, మహబూబ్, మహేష్ పాల్గొన్నారు.

## అక్కంతోట రామకృష్ణకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడంపై హర్షం

### అక్కంతోట రామకృష్ణ సేవలకు తగిన గుర్తింపు

### బిజెపి ప్రధాన కార్యదర్శి రామచంద్ర

**కౌతాళం, జనవరి21 నవభూమి:** జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం మా పార్టీకే గర్వకారణం అని మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన వ్యక్తి అక్కంతోట రామకృష్ణకు కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్ష పదవిని ఇవ్వడం శుభ సూచికం అని చెప్పారు.ఈ పదవికి చాలా మంది పోటీని ఎదుర్కొని పదవిని స్వీకరించిన రామకృష్ణ సేవలు గుర్తించి బిజెపి పార్టీలో జిల్లా నాయకులు హైకోర్టు న్యాయవాది పురుషోత్తం రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు అభినందనలతో కార్యకర్తలు ఆనంద ఉత్సవాలతో సంబరాలు చేసుకున్నారు.కార్యకర్తల స్థాయి నుంచి వచ్చిన వ్యక్తి గ్రామాల్లో ఉన్న సమస్యలు కానీ ఏ ఇతర సమస్యలైనా పార్టీ బలోపేతం చేసి రాష్ట్రంలో కూడా పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. మండల నాయకులు రామచంద్ర అయ్యన్న, ఈ శ్రీధర్ వెంకటేష్ మల్లేష్, ఈరమ్మ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.




### డాకు మహారాజ్ విజయోత్సవ

# సభ ఏర్పాట్లు పరిశీలన

- ◆ ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ప్రచార రథం
- ◆ డాకు మహారాజ్ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ◆ అభిమానులు సంయనంతో ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి
- ◆ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం జనవరి 21 నవభూమి** నగరంలో నేడు బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలో జరగనున్న డాకు మహారాజు సినిమా విజయోత్సవ ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. హీరో నందమూరి బాలకృష్ణ నటించిన ఈ సినిమా ఇటీవల గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ నేపథ్యంలో అనంతపురంలో విజయోత్సవ సభను నిర్వహిస్తున్నారు. మొదట్లో ఈ సినిమాకు సంబంధించిన ఫ్రీ రిలీజ్ ఈవెంట్ కు భారీ ఏర్పాట్లు చేశారు. అయితే తిరుపతిలో తోకేసలాట ఘటన నేపథ్యంలో కార్యక్రమం రద్దయింది. అనంతరం చిత్ర యూనిట్ తో పాటు హీరో నందమూరి బాలకృష్ణ ఖచ్చితంగా విజయోత్సవ సభ అనంతపురంలోనే నిర్వహించాలని భావించారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో విజయోత్సవ సభ జరగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ప్రచార రథం ఏర్పాటు చేయగా... ఈ రథాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ విజయోత్సవ భారీ స్థాయిలో జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయని వివరించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారన్నారు. మరోవైపు అభిమానులు కూడా సమయనంతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటీవల కొన్ని ఈవెంట్స్ నేపథ్యంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని.. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.

### చెత్త నుంచి సంపద సృష్టిస్తున్న

# రెండో రాష్ట్రం ఏపీనే

- ◆ చంద్రబాబు ఆలోచనకు రూపమే జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్
- ◆ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మరిన్ని ప్లాంట్లు రావాలి
- ◆ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**గుంటూరు, జనవరి 21 నవభూమి** చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లును ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. గుంటూరు లోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మంగళవారం సందర్శించారు. చెత్తను ప్రాసెసింగ్ చేసి, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియను అక్కడి అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గుంటూరు జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ లో విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లోని మూడు కార్పోరేషన్లు, ఐదు మున్సిపాలిటీల నుంచి చెత్తను సేకరించి శుభ్రం చేయడంతో పాటు గంటకు 15 మెగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. పర్యావరణహితం కోసం ఇలాంటి ప్లాంట్లు మరిన్ని స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి రావాలన్నారు. నాడు చంద్రబాబు దూరదృష్టితోనే ఏపీకి జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ వచ్చిందని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. దేశం వ్యాప్తంగా చూస్తే దేశ రాజధాని ఢిల్లీ తరువాత ఇలాంటి ప్లాంట్లు కేవలం ఏపీలోనే ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో చెత్త సేకరణ సరిగా జరగలేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. అంతేగాకుండా నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెత్త మీద కూడా పన్ను వేశారని గుర్తు చేశారు. సంపద సృష్టించాలంటే పన్నుల రూపంలో వసూలు చేయడం మాత్రమే కాకుండా విద్యుత్ ఉత్పత్తి చేసి కూడా సృష్టించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిందాల్ ప్రాజెక్ట్ ప్రెసిడెంట్ ఎంవీ చారీ ఇతర అధికారులు పాల్గొన్నారు.





# మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి భారీ ఏర్పాట్లు

## వేలాదిగా తరలిరానున్న జనం

## ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్



**అనంతపురం జనవరి 21 నవభూమి** తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రివర్యులు, కీర్తిశేషులు పరిటాల రవీంద్ర గారి 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిటాల రవి మరణించి 20 ఏళ్లు గడిచిన నేపథ్యంలో... ఈసారి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవీంద్ర సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఘాట్ వద్ద అలంకరణలు జరుగుతున్నాయి. మరోవైపు వేలాదిమందికి జరిగే అన్నదానం సంబంధించి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# పేదవారి ఆకలి తీరుస్తున్న ఐఎఫ్‌సి ఫౌండేషన్

**కందుకూరు,జనవరి 21 నవభూమి** ఆకలికి అందరూ బంధువులే అనే నినాదంతో కుల,మతాలకతీతంగా నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాల్లో ఈ రోజు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఈ రోజు ఒక దాత సహాయంతో పేదవారికోసం కందుకూరులో వృద్ధులను గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది అని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్,ట్రెజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ మరియు షంషూద్దీన్, పాల్గొన్నారు.





# మృతి చెందిన విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటాం

## నివాళులు అర్పించి, 10 వేలు ఆర్థిక సహాయం అందించిన ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి



**కోసిగి.జనవరి21 నవభూమి** కోసిగి మండలం పరిధిలోని జంపాపురం గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు అక్కా, తమ్ముడూ ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మంగళవారం ఉదయం జంపాపురం గ్రామానికి వెళ్లి మృతిచెందిన విద్యార్థులకు పూలదండ లు వేసి ఘననివాళి అర్పించి ఆ కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ఆయన మృతిచెందిన విద్యార్థుల తల్లిదండ్రుల కు దైర్యం చెప్పి అన్నిరకాలుగా అండదండగా ఉంటానని తెలిపారు. ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు అక్కా ,తమ్ముడు లు ఇలా ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మృతి చెందం బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు.ఇందులో టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, అయ్యన్న, తాయన్న, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ గ్రీవెన్స్‌లో పాల్గొన్న పీవీజీ కుమార్



**మాడుగుల జనవరి 21 నవభూమి** విజయవాడ కేంద్రంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో రాష్ట్ర కొప్పు వెలమ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీ వీ జి కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ వినతులను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి , సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వడ్డాది,తాటిపర్తి రహదారి విస్తరణ పనులు ప్రారంభం



**మాడుగుల జనవరి 21 నవభూమి** : మండలం లోని వడ్డాది తాటిపర్తి ఆర్ అండ్ ప్రాజెక్టు రహదారి విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి.ఇప్పటికే ఈ రోడ్డు పనులకు నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శంకుస్థాపన చేశారు.ఈ నేపథ్యం లోనే జంగిల్ క్లియరెన్స్ త్వరగా పూర్తి చేసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే బండారు సూచించారు. రోడ్డుకు వడ్డాది నుంచి సుమరూ 13 కిలో మీటర్ల మేర తాటిపర్తి వరకు 23 కోట్ల 59 లక్షలతో ఈ ఆర్ అండ్ బీ రోడ్డు ను నిర్మించనున్నారు.

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి





**అనంతపురం జనవరి 21 నవభూమి** రాప్తాడు నియోజక వర్గం కనగానపల్లి మండలం మద్దెలచెరువు గ్రామానికి చెందిన సీ వి రామన్ కాలేజ్ లో ఇంటర్ చదువుతున్న జోత్స్న అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయం తెలుసుకున్నమాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మద్దెల చెరువు గ్రామానికి వెళ్లి జోష్ణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోష్ణ కుటుంబ సభ్యులను ఓదార్చి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశా రు.అనంతరం అదే గ్రామానికి చెందిన కట్లిపొడి నాగన్న (సన్నాయప్ప ) మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 10 వేల రూపాయల ఆర్థిక సహాయం ను వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అందజేశారు.

# పెద్దపంజాణి ఇంచార్జి తహసిల్దారుగా సిఎస్ అనిల్ కుమార్

**పెద్దపంజాణి నవభూమి జనవరి 21** పెద్దపంజాణి మండలం ఇంచార్జి తాసిల్దారుగా నియమితులు అయిన సిఎస్ అనిల్ కుమార్ మంగళవారం ఉదయం బాధ్యతలు చేపట్టడం జరిగింది సి ఎస్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇదివరకు పలమనేరులోని తాసిల్దారు కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహించడం జరిగింది ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపంజాణి మండలం తాసిల్దారుగా బదిలీ కావడంతో పెద్దపంజాణి మండలం కి రావడం జరిగిందని తెలిపారు అదేవిధం గా రెవెన్యూ సమస్యలు ఏదైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు దళారులను ఆశ్రయించవలసి అవసరం లేదని నేరుగా తానే పరిష్కరిస్తారని తెలియజేశారు గతంలో పెద్దపంజాణి తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ప్రసన్నకుమార్ కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ కావడం విదితమే తద్వారా పెద్దపంజాణి ఇంచార్జి తాసిల్దారుగా మంగళవారం సిఎస్ అనిల్ కుమార్ బాధితులు చేపట్టడం జరిగింది ఇంచార్జి తాసిల్దార్





సి ఎస్ అనిల్ కుమార్ ను ఘనంగా స్వాగతం పలికిన తాసిల్దారు సిబ్బంది

# రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న ఎస్సీ వర్గీకరణను ఆపండి









**పెద్దపంజాణి నవభూమి జనవరి 21** రాజకీయ లబ్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ పేరుతో ఆడుతున్న మోసపూరిత నాటకాన్ని ఆపి మాల మాదిగలు ఉమ్మడిగా ఉండేటట్లు చూడాలని మాల మహానాడు పెద్దపంజాణి మండలం అధ్యక్షులు టి ఎం మంజునాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ వస్తున్న విషయాన్ని గుర్తించిన పెద్ద పందాలు మండలం మంజునాథ్ మండలం నుండి పెద్ద సంఖ్యలో చిత్తూరుకు బయలుదేరి మొదట పెద్దపంజాణి లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడనుండి నినాదాలు చేసుకుంటూ వాహన యాత్ర చేసి చిత్తూరు చేరుకున్నారు. అక్కడ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, రాష్ట్ర నాయకులు పెద్ద తరహాజరై బ్యానర్లు పట్టుకొని నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్ చేరుకుని రాష్ట్రఎస్సీ కమిషన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయకూడదని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కావాలని వారికి అనుకూలంగా ఉన్న జడ్జిలు ద్వారా తీర్పులు చెప్పించుకోవడం ఎంతవరకు సమంజసమని ఎస్సీ కమిషన్కు వివరించామన్నారు. ఈ విషయంపై రాష్ట్ర కమిషన్ స్పందిస్తూ ప్రజలు నుండి వచ్చే వింతలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పన్న ,యూత్ ప్రెసిడెంట్ వెంకటేష్,జై భీమ్ సంఘం అమర్ నారాయణ, మీసాలు జయప్ప,, కేశవ ,సుబ్రహ్మణ్యం మాధవ ,కదిరప్ప ,నాగరాజా, శివన్న రేణు ,ఎల్లప్ప ,సోము, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పీజీ ఆర్ఎస్‌పై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి




**అమలాపురం. జనవరి21.నవభూమి** .పిజి ఆర్ ఎస్ కార్యక్రమము అమలులో అర్జీదారులు సంతృప్తి స్థాయికి ప్రాధాన్యత ఇస్తూ నిర్వహణ తీరు పట్ల ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించాలని పి జి ఆర్ ఎస్ కోనసీమ జిల్లా నోడల్ అధికారి త్రినాధ రావు అధికారులకు సూచించారు. ఆయన అమలాపురంలోని కోనసీమ జిల్లా కలెక్టరేట్ వద్ద పీజీఆర్ఎస్ కార్యక్రమం అమలు తీరు సందేహాలు నివృత్తిపై జిల్లా అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్దే లక్ష్యంగా పని చేయాలి.ఎమ్మెల్యే బండారు






**మాడుగుల జనవరి 21 నవభూమి** మాడుగుల: అభివృద్దే లక్ష్యం గా ప్రభుత్వ అధికారులు , ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పని చేయాలని నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మాడుగుల ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు సమన్వయం తో పని చేయాలని సూచించారు.సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కొప్పు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీ వీ జి కుమార్, ఎంపీపీ వెంకట రాజారాం , తహసిల్దార్ కె.రమాదేవి , ఎంపిడిఓ కె.అప్పారావు , ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపి సైనిక్ వెల్ఫేర్ క్యాలెండర్ ఆవిష్కరణ



**బాపట్ల – నవభుమి :** రాష్ట్రంలోని యుద్ధవీరుల సమాచారంతో ఏపి సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రణ బాగుందని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంభశివరావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా సైనిక వెల్ఫేర్ కార్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైనిక్ వెల్ఫేర్ ఆంధ్రప్రదేశ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను తాండ్ర సాంబశివరావుకి ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫిసర్ గుణ షీలా సూపరింటెండెంట్ ఆనందరావు అందజేశారు.రాష్ట్రంలోని యుద్ధవీరుల సమాచారమే కాకుండా మాజీ సైనికుల సంక్షేమం గురించి కూడా తెలియజేసే విధంగా ముద్రించబడిన డిపార్ట్మెంట్ ఆఫ్ సైనిక్ వెల్ఫేర్ క్యాలెండర్‌ను బాపట్ల మాజీ సైనికుల కోసం అందించిన జడ్ ఏస్‌బి ఆఫీసర్ గుణ షీలా,డైరెక్టర్ బ్రిగేడియర్ వి.వెంకట రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో రెండు జాతీయ రహదారులు మంజూరు

## జిల్లా కలెక్టర్ వెంకటమురళి



**బాపట్ల –నవభుమి :** జిల్లాలో రెండు జాతీయ రహదారులు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం అమరావతి సచివాలయం నుండి జాతీయ రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణపై జిల్లా కలెక్టర్‌తో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో ఓడరేవు –పిడుగురాళ్ల 167ఏ జాతీయ రహదారి బెంగుళూరు– విజయవాడ జాతీయ రహదారి 544జి పనులకు భూసేకరణ చేపట్టడం జరిగిందన్నారు. రెండు జాతీయ రహదారులకు సంబంధించి మిగిలిన 3.5 కిలోమీటర్ల రహదారులకు భూసేకరణ అవార్డు పాస్ చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాల కోసం అవార్డు పాస్ చేసిన భూములకు సంబంధించి నష్టపరిహారం 10 రోజుల్లో రైతులకు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ జిల్లా రెవెన్యూ అధికారి జి .గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల కలెక్టర్ పేరుతో హ్యాకర్లు ఫోన్ సందేశాలు

## అప్రమత్తంగా ఉండాలని ప్రకటన విడదల చేసిన కలెక్టర్ వెంకటమురళి

**బాపట్ల –నవభుమి :** హ్యాకర్లు వివిధ ఫోన్ నెంబర్లతో జిల్లా కలెక్టర్ గుర్తింపును దుర్వినియోగం చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు కలెక్టర్ ఫోటో, గుర్తింపు చిహ్నాలతో ఎవరికైనా ఎలాంటి సందేశాలు వచ్చినా స్పందించరాదని తెలిపారు. హ్యాకర్లు కలెక్టర్ గుర్తింపును దుర్వినియోగం చేస్తూ ౦94724297132 ఈ నెంబర్ నుండి కొందరికి మెసేజ్లు వెళ్లాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల నెంబర్లతో ఎలాంటి సమాచారం వచ్చిన తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# మేజర్ జనరల్ అజయ్ మిశ్రా ఉమ్మడి గుంటూరు జిల్లా పర్యటన విజయవంతం



**బాపట్ల – నవభుమి :** మేజర్ జనరల్ అజయ్ మిశ్రా ఉమ్మడి గుంటూరు జిల్లా పర్యటన విజయవంతంగా ముగిసిందని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గుంటూరు వచ్చిన హెడ్ క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర జనరల్ ఆఫీసర్ కమాండిరగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి తన పరిధిలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను జీఓసి మేజర్ జనరల్ అజయ్ మిశ్రాకు తెలిపారు.అదేవిధంగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసు ఆవరణలో నూతనంగా నిర్మించబోతున్న సైనిక్ ఆరామ్ ఘర్ ప్రదేశాన్ని పరిశీలించి జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలాకికు కొన్ని సూచనలు సలహాలను ఇచ్చారు.తాసా క్యాంటీన్ మేనేజర్ శంకరయ్య ఆధ్వర్యంలో క్యాంటీన్‌ను పరిశీలించి,క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈసిహెచ్ఎస్ ద్వారా అందుతున్న వైద్య విధానంపై మాజీ సైనికులు లేవనెత్తిన కొన్ని సమస్యలకు గుంటూరు పాలిక్లినిక్ ఇన్చార్జి కల్నల్ సుధాకర్ పరిష్కారాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో–ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు,సెక్రటరీ నరసింహం, ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా,కల్నల్ దాసు,సూపరింటెండెంట్ ఆనందరావు,సిబ్బంది,తెనాలి అసోసియేషన్ ప్రెసిడెంట్ మహారాజు,వివిధ సంఘాల మాజీ సైనికులు,విడోస్ పాల్గొన్నారు.

# నిజాంపట్నం హార్బర్‌లో ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటమురళి

**బాపట్ల – నవభూమి :** నిజాంపట్నం హార్బర్ అభివృద్ధిలో భాగంగా ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.స్ఫూర్తి ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.మారిటైం బోర్డు పరిధిలోనే హార్బర్‌కు అనుసంధానంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామన్నారు.తీర ప్రాంతాల కారిడార్‌లో ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే 500 మంది పొదుపు సంఘాలలోని మహిళా సభ్యులు జీవనోపాధి పొందుతారన్నారు.రెండు ఎకరాల భూమిని కేటాయించాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.ఆ ప్రాంతంలో మడ అడవులు ఉన్నందున ప్రభుత్వానికి నివేదిక పంపాలని చెప్పారు.నిజాంపట్నం హార్బర్ ఫేజ్–2 కింద జరుగుతున్న అభివృద్ధి పనులకు మరికొంత భూమి కేటాయించాలని ఇప్పటికే మారి టైం బోర్డ్ ప్రతిపాదించిందన్నారు.మడ అడవులలోనే ఆ భూమిని కేటాయించే ప్రతిపాదనలో ఎండు చేపల ఫ్యాక్టరీ నిర్మాణానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిస్థాయిలో సౌర విద్యుత్ ద్వారా రూపొందించిన ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.స్ఫూర్తి ప్రాజెక్టు ద్వారా 90 శాతం రాయితీపై రూ.ఐదు కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణంతో మహిళలకు జీవనోపాధి మరింత పెరుగుతుందన్నారు. ఇక్కడ ఉత్పత్తి చేసే ఎండు చేపలు ఎలాంటి రసాయనాలు,ఉప్పు లేకుండా పూర్తిస్థాయిలో మరింత ఆరోగ్యకరమైనవిగా ఉంటాయని వివరించారు. ఇక్కడ ఉత్పత్తి చేసే ఎండు చేపలు స్థానిక వినియోగానికి,విదేశాల ఎగుమతులకు ఉపయోగపడతాయని చెప్పారు.మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు.ప్రాథమికంగా రూపొందించిన నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు.భూమిని కేటాయిస్తే నిబంధనలను అనుసరిస్తూ ప్రాజెక్ట్ నిర్మాణంపై అధికారులు దృష్టి సారించాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో కమిటీలోని డిఆర్‌డిఏ పద్మ,మత్స్య శాఖ సహాయ సంచాలకులు కృష్ణ కిషోర్,అటవీ శాఖ అధికారి భీమయ్య,మారి టైం బోర్డు అధికారులు,అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి


## సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

**బాపట్ల – నవభూమి :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. జేసీ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్లో జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల వివరాలు పరిశీలించి ప్రమాదల నివారణకు పలు సూచనలు చేశారు.2023 వ సంవత్సరంలో జిల్లాలో 567 యాక్సిడెంట్స్ జరగగా, 2024వ సంవత్సరం 522 యాక్సిడెంట్స్ జరిగాయనని గణాంకాలని బట్టి తెలుస్తుందన్నారు. ఈ సంఖ్య జీరో కు తీసుకువచ్చేందుకు అందరు కృషి చేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్‌లలో వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే, ఆర్ అండ్‌బి, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాల సమయంలో క్షతగాత్రులకు సహాయపడే వారికి ఎటువంటి ఇబ్బందులు కలిగించ వద్దని మెడికల్ మరియు పోలీస్ అధికారులను కోరారు. అలాగే ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు సహాయపడే గుడ్ సమరితన్ లకు రూ. 5,000 ఆర్థిక సహాయం అందించే విషయం ప్రజలకు తెలియజేయాలని అధికారులను కోరారు. హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ల బారిన పడిన వారికి అందించే ఆర్థిక సహాయం వెంటనే వారికి అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి భద్రత లో భాగస్వాములు అయిన పోలీస్, రవాణా, మెడికల్ అండ్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్స్ కలిసి పనిచెయ్యాలని కోరారు. ఈ సమావేశం లో అడిషనల్ ఎస్. పి. విఠలేశ్వర్, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్టు ఆఫీసర్ టి.కె.పరంధామ రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్. విజయమ్మ బాపట్ల, చీరాల, రేపల్లె డి.ఎస్.పిలు, బాపట్ల, చీరాల, అద్దంకి మునిసిపల్ కమిషనర్స్, నేషనల్ హై వే అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్.టి.సి డిపో మేనేజర్, బాపట్ల రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రపంచానికి మనమే మోడల్!

- గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ హబ్‌గా ఏపీ
- ఈ రంగాల్లోకి లక్ష కోట్ల పెట్టుబడులు
- టాటాతో కలిసి అమరావతిలో సీఐఐ కేంద్రం
- దావోస్ సదస్సులో చంద్రబాబు వెల్లడి
- భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు
- భారత్‌లో స్థిరంగా మోదీ పరిపాలన: సీఎం



**అమరావతి–నవభూమి:** గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా త్వరలోనే ఆంధ్రప్రదేశ్ మారనున్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్ విద్యుదుత్పత్తిపై దృష్టి కేంద్రీకరించామని, ఈ రంగాల్లోకి 115 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.లక్ష కోట్లు) పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయని తెలిపారు. ఏపీకి పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనే లక్ష్యంగా అమరావతిలో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) కేంద్రాన్ని టాటా సంస్థతో కలిసి ఏర్పాటుచేస్తామని చంద్రబాబు అన్నారు. దావోస్ సదస్సులో మంగళవారం సీఐఐ ఆధ్వర్యంలో జరిగిన "గ్రీన్ ఎనర్జీ–గ్రీన్ హైడ్రోజన్ ఇండస్ట్రియలైజేషన్" సెషన్‌లో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. సోమవారం రాత్రి జ్యూరిక్ నుంచి దావోస్‌కు చంద్రబాబు బృందం చేరుకుంది. మంగళవారం ఉదయం నుంచి వరుస సమావేశాలతో బిజీగా గడిపింది. అందులోభాగంగా సీఐఐ నిర్వహించిన సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర 2047, గ్రీన్ ఇండస్ట్రీలో దేశ భవిష్యత్తుకు సంబంధించిన విజన్‌ను ఆయన ఆవిష్కరించారు. భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయని, ప్రపంచ దేశాలకు భారతీయులు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పారిశ్రామికవేత్తలు తమదైన శైలిని ప్రదర్శిస్తూ, రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నారన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**సంపద సృష్టిలో ముందున్నాం..**

"2047 నాటికి భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా మొదటి, లేక రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయం. సంపదను సృష్టించటంలో, ప్రపంచ సమాజ సేవ చేయటంలో భారతీయులు ముందుంటారు. దావోస్ సదస్సుకు హాజరైన తెలుగువారందరినీ చూస్తుంటే భవిష్యత్తులో తన కలలు వాస్తవరూపం దాల్చుతాయన్న ఆత్మవిశ్వాసం పెరిగింది. రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్‌ను అభివృద్ధి చెందిన నగరంగా మార్చేందుకు కృషి చేశాను. 25ఏళ్ల కిందట బిల్‌గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారు. 1991లో భారత్‌లో తొలితరం ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణల ఆధారంగా, రెండో తరం ఆర్థిక సంస్కరణలను నేను ప్రవేశపెట్టాను. 1999లో తొలిసారిగా విద్యుత్తు సంస్కరణలు ప్రారంభమయ్యాయి. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఈ సంస్కరణలు అమలుచేసినందుకుగాను అప్పటి ఎన్నికల్లో ఓడిపోయాను. ఇప్పుడు ఆ సంస్కరణలే ఏపీకి సానుకూల ఫలితాలను అందిస్తున్నాయి."

**ఇంటింటా సౌర విద్యుత్తే లక్ష్యం**

"ఏపీలో విద్యుత్తు ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయి. విద్యుత్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. దానితోపాటు సౌర విద్యుత్తు వినియోగంపై దృష్టి సారించాం. ఇందులోభాగంగా 'పీఎం సూర్యఘర్' కింద ఇంటింటా సౌర ఉత్పత్తిని చేసే వినూత్న విధానం అమలు చేస్తున్నాం. ఈవీల కొనుగోలు, సౌర ఫలకాల ఏర్పాటుకు ముందుకొచ్చినవారికి రాయితీలు ఇస్తున్నాం. ఏపీలో ఐదు ఎంపీటీపీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతున్నాం. 21 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎన్టీపీసీ– జెన్కో సంయుక్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిచేయబోతున్నాయి. మా రాష్ట్రంలో విస్తారమైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటులో పోర్టులు ఉన్నాయి. అత్యంత తక్కువ ఖర్చుతో విద్యుత్తును అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అదే సమయంలో పర్యావరణాన్ని పరిరక్షించే చర్యలకు కూడా పెద్దపీట వేస్తున్నాం"

**సిస్కోతో చర్చించా: సీఎం**

రాష్ట్రాభివృద్ధిలో 'సిస్కో' భాగస్వామ్యంపై ఆ సంస్థ సీఈవో అండ్ చైర్మన్ చుర్‌రాబిన్స్‌తో చర్చించానని సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో వెల్లడించారు. "దావోస్‌లో మంగళవారం 'గ్లోబల్ లీడర్స్ ఇన్ టెక్నాలజీ ఇన్నోవేషన్' సెషన్‌లో భాగంగా చుక్‌రాబిన్స్‌తో సమావేశమయ్యాను. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సిస్కో భాగస్వామి కావడంపై ఇరువురం చర్చించాం" అని తెలిపారు.

**బాబు విజన్‌లో ఉపాధికే పెద్దపీట : టాటా చంద్రశేఖరన్**

చంద్రబాబు ప్రభుత్వం రూపొందించిన విజన్–2047లో ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేశారని టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం తమకెంతో గర్వకారణమని సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పేర్కొన్నారు. అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌ను స్థాపించేందుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయటం మరిచిపోలేని అనుభవం అన్నారు. కాగా, పోటీ తత్వం విషయంలో సీఐఐ ప్రకటించిన సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ బ్రోచర్‌ను చంద్రబాబు విడుదల చేశారు. అనంతరం సీఐఐ – ఐఎండీ స్విట్జర్లాండ్ బిజినెస్ స్కూల్ మధ్య లెటర్ ఆఫ్ ఇండెంట్ మార్పిడి జరిగింది. పాత్ వేటూ ఇండియాస్ గ్రీన్ ఇండస్ట్రిలైజేషన్ ఫ్రమ్ గ్రీన్ హైడ్రోజన్ టూ గ్రీన్ మ్యాన్యుఫాక్చరింగ్ పై విస్తృత చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీఐఐ ఉన్నతాధికారి రాజీవ్ మెమానీ, స్విట్జర్లాండ్ ఐఎండీ బిజినెస్ స్కూల్ ప్రెసిడెంట్ డేవిడ్ బాచ్, జీఎంఆర్ గ్రూప్ ఎయిర్ పోర్టు బిజినెస్ చైర్మన్ జీబీఎస్ రాజు, గ్రీన్ కో గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఎండీ అనిల్ కుమార్ చలమలశెట్టి, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, యారా క్లీన్ అమ్మోనియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హన్స్, ఒలావ్ రేన్‌లు ప్రసంగించారు.

# డిసెంబరు నాటికి కాఫర్ డ్యాం పూర్తి

- 'తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014-19 మధ్య కాలంలో
- రూ.460 కోట్ల వ్యయంతో నిర్మించిన పోలవరం ప్రాజెక్టులో ముఖ్య భాగం
- 5 వేల కోట్ల హడ్కో రుణంతో టిడ్కో ఇళ్లు పూర్తి: మంత్రి నిమ్మల

**పాలకొల్లు–నవభూమి:** 'తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014–19 మధ్య కాలంలో రూ.460 కోట్ల వ్యయంతో నిర్మించిన పోలవరం ప్రాజెక్టులో ముఖ్య భాగం కాఫర్ డ్యాం నిర్మాణ పనులు అయిదేళ్ల జగన్ పాలనలో నిర్లక్ష్యంతో నిర్వీర్యమైపోయాయి' అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడారు. 'ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మళ్లీ రూ.900 కోట్లతో కొత్త కాఫర్ డ్యాం నిర్మాణం అత్యాధునిక పరిజ్ఞానంతో చేపట్టాం. ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేస్తాం. పోలవరం మెయిన్ డ్యామ్ నిర్మాణ పనులు త్వరలోనే పునఃప్రారంభించి 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో 72 శాతం పూర్తి చేసిన పోలవరం పనులను వైసీపీ పాలనలో అర్ధంతరంగా ఆపివేసింది. టిడ్కో గృహాలపై రాష్ట్ర వ్యాప్తంగా రూ.ఐదు వేల కోట్లు రుణం తీసుకువచ్చిన జగన్ ప్రభుత్వం ఆ నిధులను టిడ్కో అకౌంట్లలో జమ చేయకుండా దారి మళ్లించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నేడు హడ్కో నుంచి రూ.5 వేల కోట్లు రుణం తీసుకుని టిడ్కో గృహాల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తాం' అని మంత్రి నిమ్మల తెలిపారు. ఆర్‌డీవో దాసి రాజు, మున్సిపల్ కమిషనర్ బి.విజయ సారథి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

